
జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com




శుక్రవారం | 26-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 549 పేజీలు: 4 వెల: రూ.7

# లోక రక్షకుడు.. ఏసు క్రీస్తు








**శ్రీకాకుళం, డిసెంబరు 25 (వార్త):** జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచి చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గురువారం ఉదయం కొత్త దుస్తులు ధరించి సంబరాలు చేసుకున్నారు. హ్యాపీ క్రిస్మస్.. మెర్రి క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు చెప్పారు. శ్రీకాకుళం నగరంలోని తెలుగు బాప్టిస్టు, సెయింట్ థామస్, సెయింట్ లూథరన్, టీబీసీ, కీస్టోన్, ఆర్‌సీఎం, క్రిస్టియన్ వర్షిప్, తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఏసు గీతాలను ఆలపించారు. చర్చిల్లో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్ధనలు నిర్వహించారు. లోక రక్షకుడు ఏసు అని, శాంతి, కరుణ, ప్రేమకు ప్రతిరూపం అని, క్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పాస్టర్లు పిలుపునిచ్చారు. చర్చిలు విద్యుద్దీపాల వెలుగులో ధగధగ మెరిసిపోయాయి. శాంతాక్లాజ్ బొమ్మలు, ట్రీలు ఆకట్టుకుంటున్నాయి. క్రైస్తవుల ఇళ్లలోనూ కాంతులు విరజిమ్మాయి. ఏసు క్రీస్తు పుట్టుకను తెలియపరిచే రీతిలో పశువుల పాకలు, వివిధ ఘట్టాలను అనేక చర్చిల్లో ఏర్పాటు చేశారు.

- ✳ చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు
- ✳ ధగధగ మెరిసిన చర్చిలు
- ✳ అలరించిన శాంతాక్లాజ్, ఏసు క్రీస్తు వేషధారణలు

# శ్రీ కాంతి ఎన్నడో?



✳ టీడీపీలో ట్రబుల్ షూటర్‌కు దక్కని ప్రాధాన్యత ✳ దువ్వాడ శ్రీకాంత్‌కు రిక్త హస్తమేనా? ✳ అసంతృప్తిలో దువ్వాడ అభిమానులు

**పలాస, డిసెంబరు 25 (వార్త):** తెలుగుదేశం పార్టీతో పాటు మిత్రపక్షాలైన భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలు.. కూటమి పేరుతో అధికారంలోకి వచ్చాక ఆయా రాజకీయ పార్టీలలో నేతలకు, సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించినట్లు ఆయా అధిష్టానాలు చెబుతున్నాయి. అయితే క్షేత్రస్థాయిలో కూటమిలో ప్రధాన భాగస్వామ్యమైన తెలుగుదేశం పార్టీ చెందిన సీనియర్ నేతలు, కార్యకర్తలు, క్రియాశీలక నేతలు కొందరు అసంతృప్తితో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రధానంగా శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం విషయానికి వస్తే, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సీనియర్ కౌన్సిలర్‌గా, వివిధ కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్న దువ్వాడ శ్రీకాంత్‌కు ఆ పార్టీ అధిష్టానమైన తెలుగుదేశం ఇంతవరకు సముచిత స్థానం కల్పించకపోవడం పట్ల ఆయన అభిమానులలో అసంతృప్తి నెలకొంది. గత ప్రభుత్వంలో నాటి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకి సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్‌కు మధ్య కొన్ని అంశాల్లో అభిప్రాయ బేధాలు రావడంతో వారిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండిపోయే పరిస్థితి ఉండేది. గడిచిన ఎన్నికల్లో వైయస్సార్సీపీని విడిచి తెలుగుదేశం పార్టీలో దువ్వాడ శ్రీకాంత్ చేరారు. పలాస రాజకీయాలలో దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న దువ్వాడ శ్రీకాంత్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. తెలుగుదేశం పార్టీలోకి చేరేక వైఎస్ఆర్ సీపీకి చెందిన డాక్టర్ సీదిరి అప్పలరాజు ఓటమికి కంకణం కట్టుకున్నట్లుగా గత ఎన్నికల్లో దువ్వాడ శ్రీకాంత్ చాలా శ్రమించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 19 నెలలు దాటుతున్నా శ్రీకాంత్‌ను ఆ పార్టీ పట్టించుకోవడం లేదని, పక్కన పెట్టేశారన్న విమర్శలు ఆయన అభిమానుల్లో ఉంది. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవంతో పాటు ట్రబుల్ షూటర్‌గా ఉన్న దువ్వాడ శ్రీకాంత్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషికి తగ్గట్లు పార్టీలో ఎటువంటి పదవి గాని, ఇతర నామినేటెడ్ పదవి గాని ఇవ్వకుండా ఆ పార్టీ అధిష్టానం జాప్యం చేయడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాక ఆ పార్టీలో ఉన్న కొందరు సీనియర్లు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆశావహులు ఉన్నప్పటికీ వారికి తగ్గ సముచిత స్థానం దక్కకపోవడం పట్ల వాళ్లంతా విస్మయం చెందుతున్నారు. రాజకీయాల్లోకి ఎప్పుడు వచ్చామా.. అన్న అంశం కంటే ఏం చేశామని చెప్పుకోవడమే ప్రధాన ఎజెండా అన్నదే అంశమైనప్పటికీ, దువ్వాడ శ్రీకాంత్ లాంటి సీనియర్ రాజకీయ వేత్తను తగు రీతిలో గుర్తించి, ఆయన సేవలను ఉపయోగించుకోవలసిన అధిష్టానం నిర్లక్ష్యం వహించడం పట్ల ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా నిత్యం ప్రజలతో మమేకమవుతూ.. రాజకీయాలకు అతీతంగా అందరివాడిగా సేవలు అందించడమే కాక, కళింగ సామాజిక వర్గానికి నమ్మకమైన నాయకత్వంతో పనిచేసే దువ్వాడ శ్రీకాంత్‌కు పార్టీలో సముచితస్థానం కల్పించాలంటూ టిడిపిలో పలువురు సీనియర్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ విషయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఏమేరకు దువ్వాడ శ్రీకాంత్ సామర్థ్యాన్ని గుర్తించి, పార్టీలో గాని ప్రభుత్వ పరంగా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇస్తారో లేదో చూడాలి మరి.



## సుపరిపాలనకు మార్గదర్శకుడు వాజ్‌పేయి

**శ్రీకాకుళం, డిసెంబరు 25(వార్త):** దేశంలో పలు ఆర్థిక సంస్కరణలు పరుగులు పెట్టించిన నేత అటల్ బీహార్ వాజ్‌పేయి అని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, పూర్వ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ వద్ద వాజ్‌పేయి విగ్రహం వద్ద అటల్ బీహార్ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు నిర్వహించారు. వాజ్‌పేయి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు 'మీ చేతికి.. మీ భూమి'

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, డిసెంబరు 25(వార్త):** అర్హత ఉన్నప్పటికీ గత పాలకుల తప్పిదాల వల్ల 22ఏ జాబితాలోకి వెళ్లిన భూముల విషయంలో బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ నెల 26న ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'మీ చేతికి.. మీ భూమి - 22ఏ భూస్వేచ్ఛ' పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధిత భూముల అంశంపై రైతులు, భూ యజమానులు తమ విజ్ఞాపనలు సమర్పించుకోవచ్చని, రెవెన్యూ అధికారులు వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. జాబితాలోని నిషేధిత భూముల అంశాన్ని ఇప్పటికే క్యాబినెట్‌లో చర్చించామని, అందుకు అనుగుణంగానే ఈ భూస్వేచ్ఛ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వం భూముల రీ సర్వే పేరిట రికార్డులను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ఆ గందరగోళాన్ని సరిచేసి, ప్రజల అభ్యంతరాలు స్వీకరించి, భూ రికార్డుల్లో పారదర్శకత పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యమని వివరించారు. అర్హత ఉండి గత పాలకుల తప్పిదాల కారణంగా 22ఏ, 22-1ఏ, 22-1బీ, 22-1సీ, 22-1డీ జాబితాల్లో చేరిపోయిన భూముల విషయాలను ఆ రోజు తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్లకు చెందిన ఆర్డీఓలు, అన్ని స్థాయిల రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇప్పటికే వీరికి మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జి.సిగడాం, డిసెంబరు 25(వార్త):** ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మండలంలో మెట్టవలస, పెంట, వాం(డ్రంగి చెట్టుపొదిలాం, జి.సిగడాం.నాగులవలస తదితర చర్చల వద్ద గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాలఖండ్యాం, మెట్టవలస చర్చలకు ముఖ్యఅతిథులుగా జెడ్పిటీసీ సభ్యుడు కాయల రమణ మండల ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ జెవర జగన్నాధరావు, డొల వెంకటరమణ హాజరయ్యారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పేదలకు వస్త్రదానం, అన్నదానం నిర్వహించారు. చిన్నారులు వేసిన పలు వేశాదానరణలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వారు మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను ఇలాంటి వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయన్నారు. ఈ వేడుకల్లో దారబోయిన దర్మరాజు, గర్లంకి శ్రీనివాసరావు, పిల్లల శివకుమార్, దకర కృష్ణ, సన్యాసినాయుడు, టంకాల సత్య నారాయణ, ఆయా చర్చిల ఫాదర్లు పాల్గొన్నారు.



## పరిమితికి మించి ప్రయాణం ప్రమాదం



**జి.సిగడాం, డిసెంబరు 25(వార్త):** ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, మద్యం తాగి వాహనం నడిపినా చర్య లు తప్పవని ఆటో డ్రైవర్లను ఎస్.ఐ వి.సందీప్‌కుమార్ హెచ్చరించారు. ఎస్పీ ఉమామహేశ్వరావు ఆదేశాల మేరకు వాం(డ్రంగి, మెట్టవలస, పాలఖండ్యాం గ్రామాల కూడలి వద్ద గురువారం వాహనాలు తనఖీలు చేపట్టారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటోలకు సంబంధించిన ధ్రువపత్రాలతో పాటు, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలప రాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపవద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదన్నారు. మైనర్లకు వాహ నాలు ఇవ్వ వద్దని, మైనర్లు వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని, సంబంధిత వాహన యజమానిపై, మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ప్రతి ఒక్క వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి



**జి.సిగడాం, డిసెంబరు 25(వార్త):** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జి.సిగడాంలోని బలిజ కళ్యాణ మండపంలో బీజేపీ మండల అద్యక్షుడు పైల విష్ణ మూర్తి, ఎఎంసీ ఉపాధ్యాక్షుడు బురాడ వెంకటరమణ ఆధ్యర్యంలో వాజ్ పేయ్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన వాజ్‌పేయి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. దేశాభివృద్ధి కోసం ఎంతో పాటుపడిన మహొన్నత వ్యక్తి కొనియాడారు.ప్రధానిగా ఆయన చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ, సంస్కరణలను స్మరించుకున్నారు.రెండు సార్లు దేశంలో అధికారంలోకి వచ్చామంటే వాజ్‌పేయి నేర్పిన సిద్దాంతాలే అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు వాజ్‌పేయి చేశారని కొనియాడారు.ఆయన చేసిన దూద్ మాంగేతో ఖీర్ దేయింగే, కాశ్మీర్ మాంగేతో చీర్ దేయింగే అనే నినాదం ప్రతీ భారతీయుడిని కదిలించడమే కాకుండా పాకిస్థాన్ ను గట్టిగా హెచ్చరించారు. అలాంటి గొప్ప నాయకుడు మన దేశం లో పుట్టడం మన అదృష్టమని, ఆయన ప్రతీ భారతీయుడికి స్ఫూర్తి అని కొనియాడారు. ఈ వేడకల్లో బీజేపీ జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, సర్పంచ్ ప్రతినిది ముద్దాడ గౌరీ,టిడిపి నాయకులు సిరిగుడి గోవిందరావు, గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు లెంక లక్ష్మం నాయుడు,బీజేపీ కార్యకర్తలు ముద్దాడ త్రినాథ, నాగరాజు,పోలిరాజు, పైడి శంకరరావు, సోంటేన శంకరరావు, తదితరులు పాల్గోన్నారు.

## హరిపురంలో డ్రగ్స్ నిషేధంపై ర్యాలీ




**మందస, డిసెంబరు 25(వార్త):** హరిపురంలో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఝూన్కర్ స్టూడియో డాన్స్ అకాడమీ డాన్స్ డైరెక్టర్ రిషి సమల్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు వాడొద్దు.. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.. అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మందస ఎస్సై కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుండే డ్రగ్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఏపీ తెలుగు ఫిలిం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమార్ నాయక్ మాట్లాడుతూ మత్తుకు బానిస అయినవాడు మనిషేకాడని, కుటుంబ వ్యవస్థపై ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. సినిమాల్లో కూడా పొగాకు, మద్యం, ఖైనీ, గంజాయి, ధూమపానం తదితర మత్తు పదార్థాలను చూపించడం, బ్యాన్ చేయాలని ఫెడరేషన్ తరపున ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన మాట్లాడుతూ అవేర్నెస్ కార్యక్రమాలు సమాజంలో అప్పుడప్పుడు జరుగుతుండాలన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాలిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు లబ్బ రుద్రయ్య, యూత్ అధ్యక్షుడు ఎం.నవీన్‌కుమార్‌యాదవ్, అసిస్టెంట్ డాన్స్ మాస్టర్ రంజిత్ కుమార్, సోషల్ వర్కర్ కొంచాడ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## 28న ఉచిత వైద్య శిబిరం

**సోంపేట డిసెంబర్ 25(వార్త):** ఈనెల 28న సోంపేట పట్టణం గాంధీ మండపం వద్ద మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 1995-96 సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు స్వర్గస్తులైన తమ స్నేహితుల జ్ఞాపకార్థం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండె, ఎముకలు, సాధారణ వ్యాధులకు సంబంధించి స్పెషలిస్ట్ వైద్యులు హాజరుకానున్న ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వాజ్‌పేయికి ఘన నివాళులు

**మందస, డిసెంబరు 25(వార్త):** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకల్లో బీజేపీ మందస నాయకులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా ఓబీసీ అధ్యక్షుడు లక్కోజి ధర్మారావు ఆధ్వర్యంలో పలాస నియోజకవర్గ కేంద్రంలో వాజ్ పేయి విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్ పేయి భారతదేశానికి చేసిన సంస్కరణలు, సరళీకృత విధానాలు, దేశభద్రత, మౌలిక సదుపాయాలు ఎన్నటికీ మరచిపోలేమన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఓబీసీ రాష్ట్ర జోనల్ నేత రౌతు చిరంజీవిరావు, మందస మండల అధ్యక్షుడు తెలుకల సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ ఇప్పిలి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంగా పలాసపై విస్తృత పోరాటం

### -దువ్వాడ ఆధ్వర్యంలో మాస్ క్యాంపెయిన్

### -ఇందిరా చౌక్ వద్ద అనూహ్య స్పందన

**పలాస, డిసెంబరు 25 (వార్త):** ఎన్నో దశాబ్దాలుగా ఉద్దానం ప్రాంత ప్రజలు చిరకాల వాంఛ పలాసను జిల్లా కేంద్రంగా చేయాలన్న నినాదంతో ప్రముఖ సామాజిక వేత్త, న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో గురువారం పలాస లోని ఇందిరా చౌక్ వద్ద మాస్ క్యాంపెయిన్ నిర్వహించారు. జన సాంద్రత ఎక్కువగా కలిగిన ఇందిరా చౌక్ వద్ద పలువురు వ్యాపారులు, వివిధ కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు, మధ్యతరగతి ప్రజానీకాన్ని ఉద్దేశించి 'పలాస'ను జిల్లా కేంద్రంగా ఎందుకు ప్రకటించాలో వివరిస్తూ దువ్వాడ శ్రీధర్ ప్రసంగించారు.

ఉద్దాన ప్రాంతం ప్రధాన కూడలిగా ఉన్న పలాసను జిల్లా కేంద్రం చేయడానికి అన్ని విధాల మౌలిక రంగ సౌకర్యాలు ఉన్నాయని, రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, జాతీయ ప్రధాన రహదారి, పలాసకు సమీపంలో మూలపేట ఓడరేవు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, మున్సిపాలిటీ, వందలాది జీడి పరిశ్రమలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా కలిగి ఉన్న పలాస కు తక్షణం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి దువ్వాడ శ్రీధర్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పారిశ్రామికంగా చిన్న తరహా పరిశ్రమల నుంచి ఎక్కువ ఆదాయం కలిగిన పలాస ప్రాంతానికి జనాభా దామాషా పద్ధతిలో తగిన ప్రాధాన్యత దక్కకపోవడం వల్ల, నిధులు ఇతర ప్రాంతాలకు తరలించడమేగాక, ఉద్దానం ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యానికి ముందు పొరుగు రాష్ట్రమైన ఒడిస్సా పాలకులచే కొంతకాలం పరిపాలించబడిందని, తర్వాత ఆంధ్ర రాష్ట్రం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పాలకులు పరిపాలించిన గాని ఉద్దానం ప్రాంతం మాత్రం వలసల అడ్డాగానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక జిల్లాలు పునర్విభజన చేసినప్పుడు ఎంతో వెనకబడిన ఉద్దానం ప్రాంతాన్ని ఎందుకు జిల్లా గా పాలకులు ప్రకటించ లేదో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వంశధార, నాగావళి నదులు ప్రవహిస్తున్నప్పటికీ, ఇంకా పలాస ప్రాంతానికి వంశధార నదీ జలాలు అందకపోవడం వల్ల ఈ ప్రాంత రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలివేయడంతో, వీరిపై ఆధారపడ్డ వ్యవసాయ



కూలీలతో పాటు ఇతర అసంఘటిత కార్మికులు కూడా ప్రత్యామ్నాయం లేక ఉపాధి కోల్పోయి ఇతర రంగాలకు వలసలు పోవడం పరిపాటయిందన్నారు. విద్య, ఉపాధి, వైద్య, ఆరోగ్య, ఆర్థిక, త్రాగు, సాగునీరు వంటి రంగాలలో పాటు సామాజికంగా ఈ ప్రాంత ప్రజలు చాలా నష్టపోతున్నారని ఆయన వివరించారు. అందువల్లనే ఇక్కడ వామపక్ష తీవ్రవాదం, గిరిజన రైతాంగ పోరాటం, ఆల్ ఇండియా కిసాన్ మహాసభలు వంటి అనేక ఉద్యమాలు ఉద్దానం ప్రాంతంలోనే కొనసాగిన చరిత్ర పాలకులు గుర్తించాలన్నారు. ఈ సమస్యకు పరిష్కారం పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించడమే ప్రధాన ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు. పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేదాకా ఈ ఉద్యమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని దువ్వాడ శ్రీధర్ ( బాబా) హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలాస జిల్లా సాధన కమిటీ సభ్యులు జినగ రామ్ నరేష్ యాదవ్, కూన హేమాచలం, దువ్వాడ నవీన్ చౌదరి, తలాసు ప్రదీప్, బాలయ్య, కళ్యాణం శంకర్ , గొర్ల రామారావు, సిందిరి మురళి, పెంట రమేష్, షావుకారి రవిచంద్ర, గేదెల పురుషోత్తం, కుత్తుం వినోద్, పైల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

### -పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన వెంకన్న చౌదరి



**పలాస, డిసెంబరు 25 (వార్త):** పలాస నియోజకవర్గంలో ఇటీవల కాలంలో మృతి చెందిన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ హోటుకో కోలని గార రమణమ్మ, పలాస మండలం వీరరాంచంద్రపురం గ్రామం పైడి తరకేశ్వరరావు, పెద్దనారాయణ పురం నిమ్మనా సాయమ్మ, లొడగల కృష్ణ మూర్తి, వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి గ్రామం మామిడి అప్పారావు, బంధాపు సాయమ్మ వారి కుంటుంబాలను కలిసి పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త వెంకన్న చౌదరి(వీసీ) గురువారం పరామర్శించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఇటీవల కాలంలో చెందిన వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈయనతో పాటు జిల్లా గ్రంధాలయం చైర్మన్ పీరుకట్ల విఠల్, ఆంధ్రప్రదేశ్ కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ టంకాల రవిశంకర్ గుప్త, భావన దుర్యోధన, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందస హైస్కూల్ ఉపాధ్యాయుల ఉదారత



ప్రస్తుతం మందస హైస్కూల్లో సరిపడినన్ని బెంచీలు లేక పోవడంతో.. మందసలో పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని నిలబెట్టుకోవడానికి హైస్కూలు ఉపాధ్యాయులు కొంత డబ్బులు వేసుకొని విరిగిన పాత బెంచీలకు మరమ్మత్తులు చేస్తున్నారు. సుమారు 50వరకు రిపేర్ చేసి సిద్ధం చేశారు. మరో 50వరకు మంచి బెంచీలు ఉన్నాయని, వీటితో కలిపి మొత్తం 100 బెంచీలు సిద్ధమయ్యాయని ఆయన తెలిపారు. మరో 60వరకు రిపేర్ చేయాల్సివుంటుందని, వీటిని బాగు

**మందస, డిసెంబరు 25(వార్త):** మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఉదారత ఉదారత చూపారు. 2026 మార్చిలో జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకై పాఠశాలలో కనీసం 160డ్యూయెల్ డెస్క్(బెంచెస్) ఉంటేనే మీ స్కూల్ కి ఎగ్జామ్ సెంటర్ ఇస్తామని డీఈఓ స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావుకు చెప్పారు. బెంచీలు లేకపోతే ఎగ్జామ్స్ సెంటర్ వేరే స్కూల్ కి చేంజ్ చేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి చెప్పారని హెచ్ఎం తెలిపారు. చేయడానికి పూర్వ విద్యార్థుల సంఘం సహకారం అందిస్తారని హెచ్ఎం శ్రీనివాసరావు కోరారు. ఒక బెంచ్ మరమ్మత్తు చేవాడానికి రూ.1000 ఖర్చు అవుతుందని, వీలైనన్ని బెంచీలను మరమ్మతులు చేసి, ఈ సందర్భంలో హైస్కూల్ కు సహకరించగలరని కోరారు. ఇప్పటికే పూర్వ విద్యార్థుల అపూర్వమైన సహకారం అందించారని, ఆ స్ఫూర్తితో బెంచీల మరమ్మతులకు ముందుకు వచ్చే దాతలు పట్నాల మోహనరావుఆచారిని గాని వడ్డి చంద్రశేఖరని గాని సంప్రదించాలని కోరారు.

## విద్యార్థినిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

### -అట్రాసిటీ కేసు నమోదు చేయాలి -ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘాల డిమాండ్

**మెళియాపుట్టి, డిసెంబరు 25(వార్త):** బందపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని పై దొంగతనం అంట కడుతూ విచక్షణ రహితంగా దాడి చేయడం చాలా నీచమైన ఘటనని తక్షణం బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి తక్షణం అరెస్టు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షు కార్యదర్శులు గణేష్ వెంకటేష్ తదితరులు డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగులు, పనిచేసే సిబ్బంది మినహా మిగతా ఎవరికి లోపలికి అనుమతి లేని నేపథ్యంలో సంబంధం లేని వ్యక్తులు లోపలికి రావడంతో పాటు విద్యార్థులపై దాడికి దిగబడటం ఎంతవరకు సమంజసమని దీనికి సంబంధించి పర్యవేక్షించల్సిన అధికారులు ఏమి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మహిళా కమిషన్, ఎస్టీ కమిషన్, సుమోటోగా కేసు నమోదు చేయాలని, విద్యార్థిని పై దాడికి దిగబడిన సదరు వ్యక్తిపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని, పిఈటి పై శాఖా పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, విద్యార్థినికి రక్షణ కల్పించాలని గిరిజన విద్యార్థి పై దాడి చేసిన సదరు వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయకుంటే ఆదివాసి సంఘాలు పిలుపునిచ్చి బందుకు పిలిపిచ్చి విద్యార్థినికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. ఖగేశ్వరారావు, బి. భాస్కరరావు, జి.రవి, కె. బాబురావు, రాజేష్, జన్ని చంద్రరావు, సవర ధర్మారావు, ఎస్. ప్రభాకరరావు, ఎస్. జగన్, ఎస్. డిల్లేశ్వరరావు, జె. దాలయ్య, ఎస్. జగదీశ్వరరావు, గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివాసి గిరిజన చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు వరహాలు కృష్ణారావు సైతం సంబంధిత విషయమై గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలపై మానసిక-శారీరక దాడులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూనే పాఠశాల పీడిని తక్షణం విధుల నుండి తొలగించాలని వివిధ డిమాండ్లతో కూడిన ప్రకటనలో ఆయన కోరారు.





## పార్టీ నేతలను సన్మానించిన వెంకన్న చౌదరి



**పలాస, డిసెంబరు 25 (వార్త):** పార్లమెంటరీ పదవులకు ఎంపికైన వారికి పలాస నియోజకవర్గం సమన్వయకర్త వెంకన్న చౌదరి(విసి) గురువారం పార్టీ కార్యాలయంలో సన్మానం చేశారు. శ్రీకాకుళం పార్లమెంటరీ స్థాయి తెలుగుదేశం పార్టీ సంస్థాగత పదవులకు ఎన్నికైన ఉపాధ్యక్షులు గాలి కృష్ణరావు, స్పోక్స్ పర్సన్ హేమబాబు చౌదరి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ పాండురంగారావుకు పార్టీ కార్యాలయంలో పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అభినందనలు తెలియజేస్తూ దుస్సాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న చౌదరి మాట్లాడుతూ పార్టీలో పదవులు వచ్చేటప్పుడు కష్టపడి పని చేయాలని సూచించారు. మీపై నమ్మకంతో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అప్పగించారని, ఇందుకు మీరంతా కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు.

## మద్దు రవికుమార్‌కు సముచిత స్థానం

### -టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా నియామకం



**సోంపేట, డిసెంబరు 25(వార్త):** తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక నాయకునిగా ఎంతోకాలంగా అంకితభావంతో పనిచేస్తున్న సోంపేటకు చెందిన మద్దు రవికుమార్‌కు ఆ పార్టీ సముచిత స్థానం కల్పించింది. తాజాగా రవికుమార్‌కు జిల్లా పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు గురువారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌బాబు తన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి రవికుమార్‌కు దుస్సాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టపరిచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోంపేట కు చెందిన టిడిపి నేతలు పొందూరు రాజు, బీన ఈశ్వరరావు, దున్న జోగారావు, కాంచన రాఘవ దాసు, గేదెల భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి ఎంపీపీ పైల పరామర్శ

**సోంపేట, డిసెంబరు 25(వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పలు మండలాల్లో ఇటీవల మృతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సానుభూతిపరుల కుటుంబాలను కంచిలి ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి పలువురు వైసీపీ నేతలు గురువారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కవిటి మండలం, చండిపుట్టుగ గ్రామ నివాసీయులు వైసీపీ సీనియర్ నాయకులు గౌనప రాము మాతృమూర్తి సతివర్జ నమ్మ ఇటీవలే స్వర్గప్రాప్తి పొందారు. కంచిలి మండలం, బూరగాం గ్రామ నివాసీయులు బద్రి జానకిరావు ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందారు.అదే గ్రామ నివాసీయులు గుమ్మడి చంద్రశేఖర రావు పెరాలసిస్ రావడంతో వారిని రోడ్ ప్రమాదంలో గాయ పడి కాళ్లకు స్పర్శ లేకుండా బాధపడుతున్న బదకల రామకృష్ణను పరామర్శించి వారికి మీకు తోడుగా మేమున్నాము అన్న భరోసా ఇవ్వడం జరిగింది. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి కుటుంబికులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బొర్ర రమేష్, తలగాన తిరుపతి రావు, బెందాళం శోభన్ బాబు, లడ్డుకేశవ పాత్రో, మద్దు వెంకటరావు, మాస్టీల మన్మధరావు, బొట్టా చిన్నారావు, మాస్టీల జానకిరావు, మద్దు వెంకీ తదితర పెద్దలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# క్రైస్తవులకు వస్త్రాలు, కేకులు పంపిణీ చేసిన కొరికాన



**ఎల్ఎన్ పేట, డిసెంబరు 25 (వార్త):** పాతపట్నం నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవ సోదరీ,సోదరీమనులకు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకురాలు కొరికాన భవాని దంపతుల ఆధ్వర్యంలో క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల క్రైస్తవ మందిరాలకు స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తల ద్వారా వస్త్రాలు, కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్ఎన్పేట, హిరమండలం మండలాల్లో అన్ని క్రైస్తవ మందిరాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకురాలు కొరికాన భవాని ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అందరికీ ప్రేమ, త్యాగం, సేవా భావాలకు ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పాయ్ సేవలు చిరస్మరణీయం

**పలాస, డిసెంబరు 25 (వార్త):** భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పాయ్ చేసిన సేవలు అనుసరణీయమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠరావు అన్నారు. భారత రత్న పూర్వ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ 101వ జయంతి సందర్భంగా కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా గురువారం నివాళులర్పించారు. పలాస నియోజక వర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు మండల అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వర రావు, మామిడి ప్రసాదరావు, మండల ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాస రావులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠ రావు మాట్లాడుతూ 3 సార్లు దేశ ప్రధానిగా పనిచేసిన ఒక భారతీయ కవి, రచయిత, రాజనీతిజ్ఞుడని అభివర్ణించారు. 5వ, 6వ, 7వ, 10వ, 11,12,13వ లోక్ సభకు పార్లమెంటీరియన్ గా ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. పోక్రాన్ అణు పరీక్షలతో అణుశక్తి గల దేశంగా భారత దేశాన్ని ప్రపంచ పఠంలో సగర్వంగా నిలిపిన ధీరోదాత్త, నేతని, అచంచలమైన నిబద్ధతతో సుపరిపాలనను అందించి 21వ శతాబ్దపు భారత దేశానికి దిశా నిర్దేశం చేసిన దార్శనిక రాజనీతిజ్ఞుడు వాజపేయి అని అన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధిపై ఆయనకు ఉన్న నిబద్ధత, విశ్వాసం ఈ నాటికి మన దేశానికి మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనకు మార్గ దర్శకంగా నిలిచిందని కొనియాడారు. పూర్వపు పలాస కన్వీనర్ రామానంద స్వామి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్కోజు ధర్మారావు, తమ్మినాన మాధవరావు వాజపేయి కోసం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వైశ్య రాజు మోహన్ రాజు, మార్కెట్ కమిటీ సభ్యులు నర్తు రామారావు, ఎస్ సి మోర్చా నాయకులు గుంటు అప్పారావు, షణ్ముఖరావు, టౌన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు రామారావు, కె పి రామన్న, బుర్జపేట



హరికృష్ణ, వజ్రపుకొత్తూరు మండలం పూర్వపు అధ్యక్షులు జీ లచ్చుమయ్య, కె మహాంధాత, టౌన్ కోశాధికారి కోమటూరు పాపారావు, సిహెచ్ కాశీప్రసాద్, ఆటో డ్రైవర్లు రిక్షా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాశ్రమంలో ధర్మాన సోదరుల పూజలు



**నరసన్నపేట, డిసెంబరు 25(వార్త):** నరసన్నపేటలోని సిద్ధాశ్రమంలో గురువారం మహా రుద్రాభిషేకం, అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. లోకకళ్యాణార్థం, ప్రజలందరి సంక్షేమం కోరుతూ ప్రతి సంవత్సరం సిద్ధాశ్రమ నిర్వాహకులు ఈ పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్, మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్ధాశ్రమం పరిసరాలు వేదమంత్రాల ఘోషతో, భక్తుల నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఘనంగా ముగిసింది.

## శశిభూషణ గుప్తా 116వ జయంతి వేడుకలు



**నరసన్నపేట, డిసెంబరు 25(వార్త):** స్వాతంత్ర్య సమరయోధులు టంకాల శశిభూషణ గుప్తా 116వ జయంతి వేడుకలను గురువారం నరసన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎస్వీసీటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శశిభూషణ గుప్తా విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కృష్ణబాబు, పట్టణ ప్రముఖులు కె. చంద్రభూషణ గుప్తా, టి. జోగారావు, వి. కేశవరాజ్, ఐ. సూరిబాబు, సదాశివుని కృష్ణ పాల్గొని స్వాతంత్ర్య ఉద్యమంలో శశిభూషణ గుప్తా చేసిన త్యాగాలు, కృషిని స్మరించారు. ఆయన సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, ఘనంగా ముగిసింది.

## శక్తి యాప్‌పై అవగాహన



**నరసన్నపేట, డిసెంబరు 25(వార్త):** నరసన్నపేటలోని ప్రభుత్వ బీసీ మహిళా వసతి గృహంలో గురువారం శక్తి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం-4 ఇన్ఛార్జ్ గిరిధర్ విద్యార్థినులకు శక్తి యాప్ ఉపయోగాలు, డౌన్‌లోడ్ విధానం గురించి వివరించారు. ఆపద సమయాలలో మహిళలు, బాలికలకు తక్షణమే అత్యవసర సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. యాప్ ద్వారా పోలీసు శాఖతో నేరుగా అనుసంధానం ఏర్పడి భద్రత మరింత మెరుగుపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా హెచ్‌సీ శ్రీనివాస్, పీసీ యశోద, రమణమ్మలు పోక్సో చట్టం, మహిళా%-%బాలికల సంరక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ శ్రీలక్ష్మి పాల్గొని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మహిళల భద్రతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో ముగిసింది.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



**జలుమూరు, డిసెంబరు 25 (వార్త):** ప్రభుత్వ ఆస్తులు, భూముల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జలుమూరు మండల తహశీల్దార్ రామారావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మండల పరిధిలోని పలు ప్రభుత్వ భూములను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ భూమికి %ప్రావీ% నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడంతో పాటు, అక్రమ ఆక్రమణలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ద్వారా ప్రజాప్రయోజనాలకు అవి సమర్థవంతంగా ఉపయోగపడేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సర్వేయర్ నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు

**ఎల్ఎన్ పేట/హిరమండలం, డిసెంబరు 25 (వార్త):** హిరమండలం, ఎల్ఎన్ పేట మండల పరిసర ప్రాంతాలలో ఉన్న క్రైస్తవ మందిరాలలో క్రిస్మస్ వేడుకలు గురువారం మనంగా నిర్వహించారు. హిరమండలం, ఎల్ఎన్ పేట సుభలయ, మర్రిగూడ, అంబావిల్లి, చిన్నకొల్లివలస ఆర్ఆర్ కాలనీ,జాడుపేట, గొట్టిపల్లి, ఆర్అండ్ఆర్ కాలనీ గార్లపాడు, శ్యామలాపురం, ఎల్ఎన్పట జంక్షన్, బమ్మిడిపేట, తురకపేట, యంబరాం, తధితర చర్చ్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హిరమండలం, ఎల్ఎన్పేట మండలాల క్రైస్తవ మందిరాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయని క్రిస్టియన్ సోదరులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అతిధులు, పాస్టర్లు తధితరులు పాల్గొన్నారు.



## సిద్ధాశ్రమంలో ఎమ్మెల్యే బగ్గు పూజలు



**నరసన్నపేట, డిసెంబరు 25 (వార్త):** నరసన్నపేటలోని సిద్ధాశ్రమంలో గురువారం మహా రుద్రాభిషేకం, అయ్యప్ప స్వామి పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కోటబొమ్మాలి మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ తో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. సిద్ధాశ్రమం పరిసరాలు భక్తుల నినాదాలు, వేదమంత్రాల ఘోషతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఇచ్ఛాపురం, డిసెంబరు 25(వార్త):** యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా అన్ని చర్చి లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గొల్ల వీధి ఆంధ్రా బాపిస్టు చర్చి, రత్తకన్న, మండపల్లి చర్చి లలో ప్రత్యేక ప్రర్థనాలు నిర్వహించారు.ఇచ్ఛాపురం చర్చి లో పాస్టర్ యు.వి .జాన్సన్ ,ప్రెసిడెంట్ ప్రత్తి విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మండపల్లి లో పాస్టర్ ప్రకాశరావు ఆధ్వర్యంలోరత్తకన్న లో ఆల్ఫ్రెడ్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం ఈదుపురం గ్రామం ఒడియా చర్చలో మేరీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బీమా, రామచంద్ర, ఆరుతో, హంగర్ నిరంజన, గోవిందా, పాల్, యంగిచ్, కరుణాకర, శ్యాం, సంఘ పెద్దలు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## 28న హరిపురంలో మహిళా మెగా వైద్య శిబిరం

**మందస, డిసెంబరు 25(వార్త):** హరిపురంలో ఈ నెల 28న మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు లయన్స్ క్లబ్ ఆఫ్ హరిపురం కోస్టల్ ప్రతినిధులు చెప్పారు. మాజీమంత్రి గౌతు శ్యామసుందర శివాజీ ముఖ్య అతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. డాక్టర్ సంపతిరావు రాజేంద్రప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హరిపురంలోని కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్ ఆర్థిక సహకారంతో నిర్వహించే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## నేడు లైటింగ్ అండ్ సౌండింగ్ యజమానుల సమావేశం

**సోంపేట, డిసెంబరు 25(వార్త):** శ్రీ వినాయక లైటింగ్ అండ్ సౌండింగ్ యజమానుల వార్షికోత్సవ సమావేశం సోంపేటలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, మందస, సోంపేట మండలాల్లో గల లైటింగ్ అండ్ సౌండింగ్ యజమానులు ఈ సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపై చర్చించనున్నారు.

## పాడి ఉత్పత్తి అభివృద్ధిపై అవగాహన

**పోలాకి, డిసెంబరు 25 (వార్త):** చల్లబందలో పాడి ఉత్పత్తి రంగానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సహకారాన్ని వివరించే అవగాహన కార్యక్రమం ఇటీవల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాడి ఉత్పత్తి రైతుల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పాడి రైతులకు అవసరమైన సబ్సిడీలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తూ వారి ఆదాయాన్ని పెంచేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు పాల్గొని పాడి ఉత్పత్తి అభివృద్ధిలో ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. అలాగే స్థానిక నాయకులు, అధికారులు, పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం పాడి ఉత్పత్తి రంగానికి మరింత ప్రోత్సాహం కలిగించేలా సాగింది.



## ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుపై కార్యదర్శి నిర్లక్ష్యం

-వివిధ గ్రామస్థుల ఆవేదన

-దరఖాస్తు చేసినా పట్టించుకోవడం లేదని ఎంపీడీవోకు ఫిర్యాదు

**జలుమూరు, డిసెంబరు 25(వార్త):** జలుమూరు పంచాయతీలో కొన్ని గ్రామాలను కలుపుకుని కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలంటూ చేసిన దరఖాస్తును పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై బుధవారం సాయంత్రం వారు ఎంపీడీవో చిన్నమ్మను కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, కోన సింహాద్రి పేట, కెల్లివానిపేట, పెద్ద నామనపేట, చిన్న నామనపేట గ్రామాలను కలుపుతూ ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గతంలోనే దరఖాస్తు చేసినప్పటికీ ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. దీనివల్ల తమ గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో అందడం లేదని వారు వాపోయారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంపై తగిన చర్యలు తీసుకుని, ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు అవసరమైన



ప్రక్రియను వేగవంతం చేయాలని గ్రామస్థులు ఎంపీడీవోను కోరారు. ఎంపీడీవో చిన్నమ్మ ఈ అంశాన్ని పరిశీలించి న్యాయమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చినట్లు సమాచారం.

# డోల జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు



**పోలాకి, డిసెంబరు 25 (వార్త):** పోలాకి జంక్షన్‌లో మాజీ శాసనసభ్యులు స్వర్గీయ డోల సీతారాములునాయుడు 94వ జయంతి సందర్భంగా బుధవారం ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.. సీతారాములు నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారాములు నాయుడు ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడిగా గుర్తుండిపోతారన్నారు. ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మాజీ కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ డోల జగన్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పీఏసీఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, చిట్టి సింహాచలం తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కూల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పలాస, డిసెంబరు 25 (వార్త):** స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఏ) జిల్లాశాఖ స్టిక్కర్ క్యాలెండర్ ను గురువారం కాశీబుగ్గ దరి చిన్నబడాంలో శ్రీ సాయి శ్రీనివాస్ సూపర్ స్పెషాలిటీ మల్టీ హాస్పిటల్ లో డాక్టర్ టి. బాలకృష్ణ, డాక్టర్ యం. వి. జ్యోత్స్న, రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినాన చందనరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలిపురి విష్ణుమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం క్యాలండర్ నాతో ఆవిష్కరణ చేయడం ఆనందంగా ఉందని, స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండాలని, ఉపాధ్యాయులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ద్వారా మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందనరావు మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల అనుభవం గల డాక్టర్ బాలకృష్ణ అమూల్యమైన సేవలు అందిస్తూ ప్రజలమన్ననలను పొందారన్నారు. ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ ద్వారా మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తామని తెలిపారు. తమ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి ప్రధాన్, సలుగు శ్రీనివాస బాబ్జి, జిల్లా కార్యదర్శి మెట్ట గోపాలకృష్ణ, శ్రీ సాయి శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథం పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రమణమూర్తి

**నరసన్నపేట, డిసెంబరు 25 (వార్త):** నరసన్నపేటలోని నారాయణ స్కూల్ సమీపంలో ఉన్న చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, త్యాగం, సేవాభావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళికి శాంతి, సౌభ్రాతృత్వ మార్గాన్ని చూపుతాయని తెలిపారు. అన్ని మతాలు సమానమే అనే భావనతో ప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజల మధ్య సహృదయ వాతావరణం పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల విజేత చాందిని

**మెళియాపుట్టి, డిసెంబరు 25(వార్త):** జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో మెళియాపుట్టి మండలం, కరజాడ పాఠశాల విద్యార్థిని చాందిని డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీల్లో ఈ చాందిని ప్రథమ స్థానంలో నిలిచి 5 వేలు రూపాయలు నగదు అవార్డు సాధించగా, తెలుగు వ్యాస రచనలో ప్రగాఢ శ్రావ్య ద్వితీయ సాధించి 3 వేలు రూపాయలు నగదు అవార్డు, ఇంగ్లీష్ వ్యాస రచనలో పల్లి పవన్‌కుమార్ ద్వితీయ స్థానాన్ని సాధించి 3 వేలు నగదు అవార్డు తోపాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను వినియోగదారుల కమీషన్ న్యాయమూర్తి ఆర్.చిరంజీవి, జిల్లా విద్యా శాఖాధికారి ఏ.రవిబాబు, పౌర సరఫరాల శాఖధికారి జి.సూర్య ప్రకాశరావులు అందజేశారని, విద్యార్థులు ఎంపిక పట్ల మరియు వారిని శిక్షణ ఇచ్చిన మాస్టర్ ట్రైనర్ ఎల్. వెంకటాచలంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వి రమణమూర్తి, మండల విద్యాశాఖాధికారులు ఎస్. దేవేంద్ర, మల్లారెడ్డి పద్మనాభం పాఠశాల సిబ్బంది అభినందలు తెలియజేసినట్లు ఎంఈఓ మల్లారెడ్డి పేర్కొన్నారు.





## దుర్యోధనను పరామర్శించిన జోగారావు



**సోంపేట, డిసెంబరు 25(వార్త):** సుంకిడి పంచాయతీ బంజరూరు గ్రామానికి చెందిన పల్లె దుర్యోధన తల్లి నాగమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని జడ్పిటిసి ప్రతినిధి తడక జోగారావు గురువారం పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. నా కుటుంబానికి భగవంతుడు ధైర్యం శక్తి ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు.

## రథసప్తమిపై ప్రజాభిప్రాయ సేకరణ రద్దు

**శ్రీకాకుళం, డిసెంబర్ 25(వార్త):** రథసప్తమిపై శుక్రవారం నిర్వహించనున్న ప్రజల అభిప్రాయ సలహాల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ తెలియజేశారు. అనివార్య కారణాల వద్ద ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని, త్వరలో ఎప్పుడు నిర్వహిస్తామని తెలియజేస్తామన్నారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన




**పలాస, డిసెంబరు 25 (వార్త):** మామిడిపల్లి గ్రామాన్ని సందర్శించి, నారీ శక్తి, సైబర్ నేరాలు, సంకల్పం, మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు మొదలైన వాటిపై కాశీబుగ్గ ఎస్ఐ ఆ నరసింహమూర్తి గురువారం రాత్రి అవగాహన కల్పించారు. నారీ శక్తి మహిళల సాధికారతను ప్రోత్సహించడం, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, బాల్య వివాహాల నివారణకు సంకల్పం తీసుకోవడం కీలకం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ అంశాలపై ప్రభుత్వం, పోలీసులు చురుకుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం–2006 ప్రకారం వరుడు/వధువు, తల్లిదండ్రులకు శిక్షలు ఉన్నాయని, 1098 చైల్డ్‌లైన్‌కు ఫిర్యాదు చేయవచ్చునని, ఆంధ్రప్రదేశ్‌లో అక్షయ తృతీయ వంటి ఉత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు పోలీసులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, మత నాయకులతో కలిసి నిర్వహణలు పెరిగాయని ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో కాశీబుగ్గ పోలీసులు, మామిడిపల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

❊ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ❊ పథకం లాంఛనంగా ప్రారంభం

**శ్రీకాకుళం, డిసెంబర్ 25(వార్త):** ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) స్థాపించి 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నూతనంగా ప్రవేశపెట్టిన 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ పథకాన్ని గురువారం కోటబొమ్మాళి మండలంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 900 రోజుల కాలపరిమితితో అమలు చేయనున్న ఈ పథకంలో సీనియర్ సిటిజన్లకు 9 శాతం, ఇతరులకు 8.5 శాతం వడ్డీ చెల్లించనున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీసీసీబీ 89 సంవత్సరాలుగా ఖాతాదారులకు విశ్వసనీయ సేవలు అందించడం అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఆ లక్ష్య సాధనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. 89 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనుభవంతో డీసీసీబీ ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం' ద్వారా ప్రజలకు అధిక వడ్డీ రేటుతో మేలు చేస్తోందని. సీనియర్ సిటిజన్లకు 9 శాతం వడ్డీ అందించడం అభినందనీయమైన విషయమన్నారు. రైతులు, ప్రజలు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకింగ్ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా బ్యాంకులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ఎస్.సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నారాయణ, వరప్రసాద్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.




# పలాస టిడిపి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



**పలాస, డిసెంబరు 25 (వార్త):** పలాస టిడిపి పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సందర్భంగా వెంకన్న చౌదరి మాట్లాడుతూ బైబిల్ సందేశాలు జీవితానికి ఆధ్యాత్మిక ప్రేరణను అందిస్తాయి, ప్రేమ, విశ్వాసం, క్షమాపణలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు.

ఈ వేడుకల్లో ఏపీటీపిసి చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా గ్రంథాలయం చైర్మన్ పీరుకట్ల విఠల్, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గాలి కృష్ణారావు, టిడిపి ఫోకస్ పర్సన్ పాండురంగారావు, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ త్యాడి, లోడగల కామేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏపీకి గొప్ప ముఖ్యమంత్రి దొరకడం.. మన అదృష్టం

❊ రాష్ట్ర పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవి కుమార్

**శ్రీకాకుళం, డిసెంబర్ 25(వార్త):** రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించే గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనకు దొరకడం ఏపీ ప్రజల అదృష్టమని రాష్ట్ర పీయూసీ ఛైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం అమరావతిలోని సీఎం కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధి పనులకు కావల్సిన నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సంక్షేమ పనులను వేగవంతం చేయాలన్నారు. వైద్య సేవల నిమిత్తం పలు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఆయన వెంట యరగాం టీడీపీ కన్వీనర్ తిరుమల ఉన్నారు.





## పొందూరులో మెగా సూపర్ స్పెషాలిటీ

**పొందూరు:** ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యమని రాష్ట్ర పీయూసీ ఛైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరులోని ప్రభావతి జాగృతి చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ కరమన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రజలకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, జేమ్స్ హాస్పిటల్ వైద్య బృందం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే ఏప్రిల్ నాటికి

# పలాస రైల్వే వంతెన ప్రారంభం


❊ భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ ❊ త్వరలో తొలగనున్న అడ్డంకులు ❊ రెండు వంతెనల నిర్మాణంకు 100 కోట్ల వ్యయం ❊ ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు

**శ్రీకాకుళం,డిసెంబర్ 25(వార్త):** శ్రీకాకుళం జిల్లా వాసులు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న పలాస – కాశీబుగ్గ రైల్వే వోవర్ బ్రిడ్జి వంతెన అతి త్వరలో అందుబాటులోకి రానుంది. ఇందుకు సంబంధించి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. ఇప్పటికే పలు దఫాలుగా పలాస – కాశీబుగ్గ రైల్వే ఓవర్ బ్రిడ్జితో పాటు, తాలపద్ర రైల్వే బ్రిడ్జిల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. రైల్వే అధికారులతో వరుస సమీక్షలు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలసి క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తూ త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. కొద్ది నెలల క్రితం విశాఖలో జరిగిన డివిజనల్ రైల్వే కమిటీ సమావేశంలోనూ ఈ వంతెనల నిర్మాణంపై ప్రత్యేకంగా సమీక్షిస్తూ.. జిల్లా లో మిగిలిన ప్రాజెక్ట్ ల స్థితిని ఆరా తీశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్న నేపథ్యంలో రాబోయే 2026 సంవత్సరం ఏప్రిల్ నాటికల్లా పలాస – కాశీబుగ్గ రైల్వే వంతెన ప్రజలకు అందుబాటులోకి రావడంతో పాటు, తాలపద్ర ఆర్.వో.బి భూ సంబంధ సమస్యలను పరిష్కరించే దిశగా వేగం పెంచారు.. తాజాగా గురువారం నాడు జిల్లాలోని రైల్వే ప్రాజెక్టులపై అధికారులను చరవాణిలో సంప్రదించి తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తాజా నివేదికలను పరిశీలించిన అనంతరం కాశీబుగ్గ వంతెన వచ్చే ఏప్రిల్ కు అందుబాటులోకి రానున్నట్లు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. తాళపద్ర లో అక్కడ ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టు తెలిపిన రామ్మోహన్ నాయుడు.. ఆ పనులు సైతం వేగంగా జరుగెట్టు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొత్తంగా రెండు వంతెనలకు కలిపి 100కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నట్టు స్పష్టం చేశారు. ఈ వంతెనలు లేకపోవడం, నిర్మాణ పనుల్లో ఆలస్యం కారణంగా ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో స్పష్టంగా చుసిన కేంద్ర మంత్రి.. అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ పోయి..నిర్మాణ పనుల్లో పురోగతి కలిగించారు. ఈ నేపథ్యంలో పలాస పరిసర ప్రాంత వాసుల చిరకాల వాంఛగా మారిన పలాస కాశీబుగ్గ రైల్వే ఓవర్ బ్రిడ్జి వచ్చే ఏప్రిల్‌కి అందుబాటులోకి రానుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 30న ఎచ్చెర్లలో మెగా జాబ్ మేళా

**శ్రీకాకుళం, డిసెంబర్25(వార్త):** నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈనెల 30న నిర్వహించే మెగా జాబ్ మేళాను ఉప యోగించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించనున్నామన్నారు. ఈమేళాలో టెక్ మహీంద్రా, మిరాకిల్ సాఫ్ట్వేర్, టెక్నో ఫజల్ ప్రవేట్ లిమిటెడ్, ఇన్స్టక్టో ఎడోటెక్ ప్రవేట్ లిమిటెడ్, నష్ ఇండస్ట్రీ(ఎలక్ట్రికల్ వెహికల్ మాన్యు ఫాక్చరింగ్ కంపెనీ) డాక్టర్ రెడ్డీస్, హెట్రో, టాటా ఎలక్ట్రానిక్స్, యొకొ మా టైర్స్‌తో కలుపుకొని సుమారు 14 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని 400పైచిలుకు ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బి.టెక్, డిగ్రీ, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎన్నాటికల్ కెమిస్ట్రీ చదివిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ యువతి యువకులు అర్హులన్నారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి శ్రీకాకుళం, విశాఖపట్నం, శ్రీ సిటీ నెల్లూరు, హైదరా బాద్, బెంగ ళూరులో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తప్ప నిసరిగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలిసి ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రాంగణానికి రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. వివరాలకు 95509 67353, 83176 52552నంబర్లను సంప్ర దించవచ్చని చెప్పారు.

## ప్రపంచశాంతికి మార్గనిర్దేశకులు క్రీస్తు



**శ్రీకాకుళం, డిసెంబర్ 25(వార్త):** శాంతి, దయా, కరుణ, ప్రేమ ఒంటి తత్వాలను బోధించి ప్రపంచశాంతికి మార్గనిర్దేశకం చేసిన మహ నీయులు యేసు క్రీస్తు అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం స్టేడియం సమీపంలోని సెయింట్ లూథరన్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో 80 అడుగుల రోడ్డులోని 20 సెంట్లు స్థలం క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించా మని, వాటి నిర్మాణానికి కూడా తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలోనే కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలియజేశారు. సెయింట్ లూథరన్ చర్చ్‌కు వెళ్లే మార్గంలో రోడ్డు లేకపోవడంతో కమిటీ సభ్యులు విజ్ఞాపన మేరకు సిసి రహదారిని కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బరియల్ గ్రౌండ్‌కు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, సెయింట్ లూథరన్ చర్చ్ పాస్టర్ టి కిరణ్, ట్రెజరర్ హెన్రీ, జ్యోతి ఫెడ్రిక్, ఇతర కమిటీ సభ్యులు, చర్చ్ సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546